విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 16 అక్టోబరు 2024   8 పేజీలు

ఉపాధి పనులతో అభివృద్ధికి తోడ్పడండి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: గ్రామాలలో ఎక్కువ మొత్తం ఉపాధి హామీ పనులు చేపట్టి తద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం భీమవరం మండలం కొమరాడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ. 80లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లు మొత్తం 600 మీటర్ల నిడివి కలిగిన నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున కేటాయించాలన్నారు. జిల్లాలో సుమారు రూ. 51 కోట్ల విలువ కలిగిన 423 పనులను చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాల్లో రోడ్ల సమస్య తీరనున్నట్లు తెలిపారు. ఎన్ ఆర్ జి ఎస్ పథకం 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక ఇబ్బంది పడే కుటుంబాలకు వంద రోజుల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో పథకాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కొమరాడ గ్రామంలో నేడు రూ. 80 లక్షల విలువ కలిగిన రెండు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, హౌసింగ్ ఈఈ బి. వెంకటరమణ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె. శ్రీనివాసరావు, కొమరాడ సర్పంచ్ రాట్నాల వీరయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు రాట్నాల సత్యనారాయణ స్వామి, మాణిక్యాలరావు, వివిధ మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నివారణకు వెబ్‌సైట్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ వినూత్నంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే సైబర్ నేరాల పట్ల విస్తృతంగా ప్రజలకు అవగాహన కలిగిస్తుండగా మరో అడుగు ముందుకేసి నేరాలను అదుపు చేసేందుకు ప్రజలను మరింత అప్రమత్తం చేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధికారిక వెబ్సైట్ను రూపొందించింది. ఈ మేరకు ఈ వెబ్సైట్ గోడ పత్రికను మంగళవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పి నక్క సూర్యచంద్రరావుతో కలిసి ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు. ఈవెబ్సైట్‌లో మహిళల రక్షణ కోసం పూర్తి సమాచారం పొందుపరిచారు. ప్రజల రక్షణ కోసం అవసరమైన జిల్లా పోలీసుల ▶మిగతా 2లో..

సీహెచ్‌సీ ఆధునికీకరణ

- కోరమండల్ ఇంటర్నేషనల్ సీఎస్ఆర్ నిధులతో ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు
- ప్రారంభించించిన కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సీహెచ్సీ) ఆధునికీకరించడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించనున్నట్టు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పిఠాపురం సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఏర్పాటు చేసిన ఎక్స్ రే మిషన్ ఇతర వైద్య పరికరాలను మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేన పిఠాపురం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, కోరమండల్ ▶మిగతా 2లో..

సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా ఏలూరు

- 'ఉల్లాస్ ' కార్యక్రమం
- 15 నుంచి 50 సంవత్సరాలలోపు నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఏలూరు జిల్లాను "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో "ఉల్లాస్" కార్యక్రమం అమలుపై మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో నిరక్షరాస్యులందరినీ రానున్న మూడు సంవత్సరాల సమయంలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దా లన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల లోని మహిళా సభ్యులు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన వంటవారు, వాచ్మెన్, ఆయాలతో పాటు జిల్లాలోని 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన నిరక్షరాస్యులను మండల స్థాయిలో గుర్తించి, వారికి అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళా సభ్యులకు డిజిటల్ లిటరసీ, ఫంక్షనల్ లిటరసీ, ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమాల ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం, సంఘాల రికార్డులు నిర్వహణ, కాంట్రాక్టులు, అగ్రిమెంట్స్, ఆన్లైన్ లావాదేవీలు, తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. ఈనెల16వ తేదీ నుండి 24వ తేదీ వరకు మండలాల వారీగా నిరక్షరాస్యులు వివరాల సేకరణ, మాస్టర్ ట్రైనర్లు, మండల స్థాయి ట్రైనర్ల గుర్తింపు, ప్రతీ కేంద్రంలో అక్షరాస్యత తరగతులు నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలను వాలంటరీ టీచర్ గా గుర్తించడం వారికి శిక్షణా కార్యక్రమాలు, తదితర పనులు పూర్తి చేయాలన్నారు. అక్షరాస్యత కార్యక్రమాలను నవంబర్,5వ తేదీ నుండి 2025 మార్చి, 15వతేదీ వరకు తరగతులను నిర్వహించా లన్నారు. అనంతరం 2025 మార్చి నెలలో పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి ధ్రువపత్రాలు అందించనున్నట్టు కలెక్టర్ తెలిపారు.

డిమాండ్‌కు అనుగుణంగా ఇసుక సరఫరా

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: జిల్లాలో ప్రజల డిమాండ్‌కు తగ్గట్టుగా ఇసుక సరఫరా చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర గనుల శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో నదీ తీరప్రాంతాలు, తదితర ప్రదేశాలలో ఇసుక తవ్వకాల టెండర్స్ ప్రక్రియ, జిల్లా ఇసుక కమిటీలలో ఆమోదించుట, సిసి కెమెరాల ఏర్పాటు, తదితర అంశాలపై గనుల శాఖ కమిషనర్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తో కలిసి కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలోని నదీ తీరప్రాంతాలు, తదితర ప్రదేశాలలో ఇసుక తవ్వకాలు విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఇసుక తవ్వక ప్రదేశాలలో సిసి కెమెరాల ద్వారా ▶మిగతా 2లో..

నేటి నుంచి మద్యం కొత్త పాలసీ

బార్లలో బాదుడు కొనసాగుతుందా?

విశాలాంధ్ర-కొవ్వూరు : ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ ఖరారు చేసి రిటైల్ దుకాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. దీంతో రేపటి నుంచి మద్యంతో ఐఎంఎఫ్ఎల్ క్వార్టర్ బాటిల్ ధరపై అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ సవరణ చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు రూపంలో క్వార్టర్ బాటిల్కు అదనంగా మరో పది రూపాయలు ప్రభుత్వమే వసూలు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం బార్లలో వసూలు చేస్తున్న అదనపు బాదుడు విషయం బార్ల యజమానులు కంటిన్యూ చేస్తారా.. లేక మద్యం దుకాణాల్లో తక్కువ ధరకు లభించనున్న నేపథ్యంలో వారు కూడా తమ ధరలను తగ్గించుకుంటారా లేదా అనేది వేచి చూడాలి. కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో తాళ్లపూడి, కొవ్వూరు, చాగల్లు మండలాలు ఉన్నాయి. తాళ్లపూడి మండలానికి నాలుగు షాపులు, చాగల్లు మండలానికి నాలుగు, కొవ్వూరు రూరల్ మండలానికి ఐదు, కొవ్వూరు పట్టణానికి మూడు షాపులు చొప్పున ఎక్సైజ్ అధికారులు కేటాయించారు. దుకాణాలు దక్కించుకున్న వారి దగ్గర నుంచి మొదట కిస్తీ కట్టించుకుంటున్నారు. దుకాణాలను దక్కించుకుంటామని ఊహించిన యజమానులు ఇప్పటికే ఆయా ప్రాంతాలలో షాపులను సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. నూతనంగా దక్కించుకున్న వారు షాపుల వేటలో పడ్డారు. షాపులను అద్దెకు ఇచ్చేవారు పెద్ద మొత్తంలో అద్దెలు కావాలని చెబుతున్నట్లు సమాచారం.

వినియోగంలోలేని గృహానికి రూ.8 వేల విద్యుత్తు బిల్లు

విచారణ జరిపించాలి : గంటా డిమాండ్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : వినియోగంలో లేని గృహానికి రూ.8 వేల బిల్ తో విద్యుత్తు అధికారులు షాక్ ఇచ్చారు.భీమవరం 13వ వార్డు యర్రంశెట్టి వారి వీధి శివారు బేతనిపేటకు చెందిన గంటా మేరీ సుందరిబాయి (రిటైర్డ్ టీచర్) నివాసంలో లేకపోయినా గత రెండు నెలలుగా రూ.8 వేలు బిల్లు అందజేయడంతో షాక్‌కు గురయ్యారు. వినియోగం లేకపోయినా ఇంత బిల్లు రావడం దారుణమని,ఈ బిల్లులపై ఎలక్ట్రిసిటీ అధికారులు వెంటనే న్యాయ విచారణ జరిపించాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వీస్ నెంబర్ 23452 గల ఇంటి విద్యుత్ మీటర్ పై వచ్చిన దొంగ బిల్లులపై ఎలక్ట్రిసిటీ ఏఈ, డిఈలకు సమాధానం చెప్పాలని,ఈ బిల్లులపై ఆగస్టు నెలలో కూడా ఇండస్ట్రియల్ ఏరియాలోని ఏఈ,డిఈ లకు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని, ఇటువంటి దొంగ బిల్లులు ప్రజలపై మోపడం దారుణమని అన్నారు. విద్యుత్ శాఖ, ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి విద్యుత్ బిల్లులలోని అవకతవకలపై విచారణ చేయించి న్యాయం చేయాలని కోరారు.

చేతుల శుభ్రంతో ఆరోగ్యం మెరుగు

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి ఒక్కరు చేతులు శుభ్రం చేసుకుంటే అనారోగ్యం పాలు కాకుండా ఉంటారని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ అధికారి జె. విల్సన్ బాబు అన్నారు.

మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం-3 సచివాలయంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేతులు శుభ్రపరచుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు భోజనానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన తరువాత, ఆహారం తినే ముందు కచ్చితంగా చేతులు శుభ్రపరచుకోవాలని తద్వారా ఆ విధమైన వ్యాధులు దారికి చేరవు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నున్న పాప, ఏఎన్ఎం ఎం. ప్రేమ లీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

విశాలాంధ్ర - కలిదిండి: గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని టిడిపి మండల అధ్యక్షులు పోకల. జోగిరాజు పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మంగళవారం

తాడినాడ గ్రామంలో కూటమి నాయకులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. వెంకటాపురం గ్రామంలో కూటమి నాయకులతో కలిసి సర్పంచ్ గూడపల్లి శ్రీనివాసరావు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొండూరు గ్రామంలో కూటమి నాయకులతో కలిసి సర్పంచ్ బొర్రా వెంకటలక్ష్మి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిన తాడినాడ గ్రామంలో నాయకులతో కలిసి సర్పంచ్ గండికోట ఏసుబాబు సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, సర్పంచి టి. శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ రంగరాజు, జి. శివరామకృష్ణ, ఏఈ బి. శ్రీనివాస్ రావు, కాంట్రాక్టర్ బ్రహ్మాజీ, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్ (1వ పేజీ తరువాయి)

సమగ్ర సమాచారం, పోలీస్ స్టేషన్ల సమాచారం, పోలీస్ ఆఫీసర్ల సమాచారం, మొబైల్ నెంబర్లు అన్నీ కూడా ఈ వెబ్ సైట్ లో పొందుపరిచారు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, వాటి వివరాలు, వాటి నివారణ కోసం ఏలూరు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అవగాహనకు సంబంధించిన వివరాలను ఈ వెబ్సైట్ ద్వారా అందిస్తారు. ఈ వెబ్ సైట్ లో ఏలూరు జిల్లాకు సంబంధించిన సోషల్ మీడియా సైట్లు వివరాలు అందుబాటులో ఉంటాయి. కార్యక్రమంలో నూజివీడు డిఎస్పీ ప్రసాద్, నిక్ డిఐఓ శర్మ, టెక్నికల్ అసోసియేట్ రవితేజ, ఏలూరు జిల్లా ఐటి ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ నరేంద్ర, పోలీస్ కానిస్టేబుల్ లు శివ, శ్రీరామ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపండి

- ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలి
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- వివిధ సమస్యలపై పీజీఆర్ఎస్ కు 81 వినతులు రాక

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని వేగవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ ఓ డి.పుష్పమణి ,డిఆర్డిఏ పీడీఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి,కె. భాస్కర్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం పీజీఆర్ఎస్‌కు ప్రజల నుంచి 81 వినతులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీలకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వృత్తి విద్య ద్వారా భవిష్యత్తుకు బాటలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తును బంగారు బాట వేసుకోవచ్చు అని ఒకేషనల్ కోఆర్డినేటర్ పాకా వెంకట్ అన్నారు మండలం లోని గవరవరం ప్రభుత్వం పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నందు విద్యార్థులకు 8 రోజులపాటు ఇంటెన్సిఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యలో భాగంగా పలు అంశాల పట్ల డాక్టర్ ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో

వైద్యులు విద్యార్థులకు పలు అంశాల పట్ల మెలుకువలతో పాటుగా అవగాహన ఏర్పాటు చేసినట్లు వెంకట్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు గొల్లపల్లి రాజు ఒకేషనల్ ట్రైనర్ ఎం మంజూష విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర- ఉంగుటూరు : నారాయణ పురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఉంగుటూరు ఏవో ప్రవీణ్ భాస్కర్ మాట్లాడుతూ.. పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా లాభసాటి వ్యవసాయాన్ని పొందవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బందారునాగరాజు, మౌనిక, సోనియా, తదితరులు పాల్గొన్నారు

ఇసుక సరఫరా

(1వ పేజీ తరువాయి)

పర్యవేక్షించాలన్నారు.ఇసుక ఎక్కడా అక్రమంగా తరలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో డిమాండ్ కి తగిన విధంగా ఇసుక నిల్వలు ఉన్నాయని, జిల్లాలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు.ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా పటిష్టమైన నిఘా పెట్టామని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారికి జిపిఎస్ కలిగిన వాహనాల ద్వారా అందిస్తున్నామన్నారు.గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. రవికాంత్, ప్రభుత్వులు పాల్గొన్నారు

ఆధునికీకరణ

(1వ పేజీ తరువాయి)

ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. సిహెచ్‌సీ అవుట్ పేషెంట్ వివరాలు, ప్రస్తుత ఆసుపత్రి అవసరాలు, మరుగుదొడ్ల పరిస్థితి, త్రాగు నీరు ఇతర సదుపాయాలు వంటి వివరాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రసూతి విభాగం వార్డును, అందులోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు సూచనలు మేరకు పిఠాపురం చుట్టపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్‌సీని అన్నివిధాలా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సీహెచ్‌సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.15 లక్షలతో ఎక్స్ రే మిషన్ సమకూర్చిందన్నారు. నేటి నుంచి ఎక్స్ రే సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సీహెచ్‌సీని ఏరియా ఆసుపత్రిగా ఆధునికరిం చేందుకు అవసరమైన ప్రతిపాదనను సిద్ధం చేసినట్టు కలెక్టర్ తెలిపారు. వచ్చే మూడు నెలల్లో 38 అంశాలను ప్రభుత్వం, సీఎస్ఆర్ నిధుల సహకారంతో చేపట్టనుంద న్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సీహెచ్‌సీ సూపరిం టెండెంట్ డాక్టర్ సుజాత, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకరావు, తహసీల్దార్ వివి గోపాలకృష్ణ, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ కాకినాడ జిల్లా యూనిట్ హెడ్ సిహెచ్ శ్రీనివాస రావు, జీఎం హెచ్ఆర్ పి పద్మనాభం, సీఎస్ఆర్ మేనేజర్ కె. వంశీ కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి

విశాలాంధ్ర - కైకలూరు : క్షిపణి పితామహుడు భారత మాజీ రాష్ట్ర పతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ జయంతి కైకలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కైకలూరు గ్రామపంచా యతీ వద్దనున్న అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశం గర్వించ దగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ అన్నారు. నేటి యువత కలామ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూలరాజీ, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జానీ, జిల్లామైనార్టీ కార్యదర్శి సయ్యద్ బాషీద్ తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా షాపులు జూనియర్ కళాశాలకు మార్చాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : ప్రతి ఏడాది దీపావళి మందుగుండు సామాగ్రి విక్రయాలు ముదినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించేవారు. ఈ ఆవరణలో విక్రయాలు స్థానికులకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలో షాపుల నిర్వహణ అస్తవ్యస్తంగా, వ్యాపారులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. పలుసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. జనావాసాల మధ్య టపాసుల విక్రయాలు ఎంతో ప్రమాదకరంగా మారడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది పరిశీలించి విక్రయాలు పాఠశాల ఆవరణలో రద్దుచేసి ఊరు శివారు ప్రాంతంలో ఉన్న జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ముదినేపల్లి వాసులు కోరుతున్నారు.

గోతులు పూడ్చించండి

విశాలాంధ్ర-లింగపాలెం : లింగపాలెం నుంచి రంగాపురం వెళ్లే మార్గంలోని సింగగూడెం వద్ద ప్రధాన రహదారికి గోతులు పడి ప్రమాదంగా ఉంది. ఈ గ్రామంలో కనీసం ద్విచక్ర వాహనం వెళ్లేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. వాహన చోదకులు పడే ఇబ్బందులు అన్నీ,ఇన్నీ కావు. పగలు,రాత్రి అనే తేడా లేకుండా నిత్యం ప్రమాదాల బారిన పడుతూనే ఉన్నారు. రహదారుల శాఖకు చెందిన ఈ రోడ్డును మరమ్మతు

చేయాలని ప్రజలు ఎప్పటినుంచో కోరుతూనే ఉన్నా ఫలితం లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు.200 మీటర్ల దూరం మరమ్మతు చేస్తే వాహనాలు తిరిగేందుకు ఇబ్బంది ఉండదు. అధికారులు చర్యలు తీసుకొని ఈ మార్గాన్ని మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

డీఎస్సీ కోచింగ్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత సదుపాయాలు

విశాలాంధ్ర-లింగపాలెం: డీఎస్సీ కోచింగ్ తీసుకునే ఎస్సీ,ఎస్టి విద్యార్థులకు భోజనం,వసతి, కోచింగ్ కు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఏలూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయప్రకాష్ తెలిపారు.కోచింగ్ తీసుకునేవారు వారికి ఇష్టమైన కేంద్రాలలో చేరవచ్చని ఈయన వివరించారు.కోచింగ్ తీసుకునేవారు జ్ఞానభూమి లాగిన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ప్రతిభను బట్టి కోచింగ్‌కు వెళ్లే వారిని ఎంపిక చేస్తామని వారికే ప్రభుత్వం ఉచిత సదుపాయాలు కల్పిస్తుందని జెడి తెలిపారు.

సమ్మెను ఉధృతం చేస్తాం

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: ఎంతో కాలంగా అపరిష్కృతంగా క్లాప్ డ్రైవర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ క్లాప్ డ్రైవర్స్ ఏఐటీయూసీ అధ్వర్యంలో మంగళవారం క్లాప్ డ్రైవర్స్ ఆరో రోజు సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, పి.ఎఫ్, ఇఎస్ఐ కల్పించాలని, కనీస వేతనం రూ.18.500 ఇవ్వాలని, క్లీన్ అండ్ గ్రీన్ వాహనాల మరమ్మతులను ప్రభుత్వం భరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి శివ ఆర్.రమణ, దైవ రాజు, బి.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం ఉండాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రతి విద్యార్థి పోటీతత్వం కలిగి ఉండాలని పోస్టల్ హెడ్ పోస్ట్ మాస్టర్ పి.రాజు అన్నారు. పోస్టల్ శాఖ పిలుపు మేరకు పర్యావరణం, పోస్టల్ విధి విధానాలపై జరిగిన పోటీల్లో వందలాది మంది విద్యార్థులు పాల్గొనడం విశేషమని అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పోస్టల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తపాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పర్యావరణం, పోస్టల్ విధిధి విధానాలపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు అరేటి ప్రకాష్, వదుపు గోపి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణపై విద్యార్థులు వేసిన చిత్రాలు ఒక స్ఫూర్తినిస్తున్నాయని, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో కూడా పోస్టల్ విధానంపై విద్యార్థులు మాట్లడటం గర్వించదగ్గ విషయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రెండురోజులపాటు పర్యావరణ పరిరక్షణ, పోస్ట్ కార్డ్ అవగాహన, పోస్టల్ విధానంపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని, 6 పాఠశాలలు పిఏస్ఎం, సంస్కార్, సర్ సీవీ రామన్ స్కూల్ విద్యార్థులు 117 మంది పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో పీఆర్ఓ సత్య నారాయణ, లెనిన్ బాబు, స్కూల్ ఉపాధ్యాయులు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.ఆర్.కె.ఆర్.కు టోస్ట్‌మాస్టర్స్ అవార్డులు

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల టోస్ట్ మాస్టర్స్ క్లబ్ డిస్ట్రిక్ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.మురళీ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందుకున్న విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ అభినందించారు. టోస్ట్‌మాస్టర్స్ క్లబ్ డివిజన్ పినాకిల్ అవార్డ్, డివిజన్ రిటెన్షన్ క్యాంప్స్ అవార్డ్, డిస్ట్రిక్ట్ ఎపిక్ అవార్డ్, డిస్ట్రిక్ట్ రిటెన్షన్ ఎక్సలెన్స్ మరియు డిస్ట్రిక్ట్ గోల్డెన్ క్లబ్ అవార్డుతో సహ పలు ప్రతిష్టాత్మక అవార్డులను గత మే నెలలో హైదరాబాదులో జరిగిన డిస్టిక్ 126 కాంపిటీషన్స్ దక్కించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కుమార్ వర్మ పెన్మెత్స, జి.వి. కొండా రెడ్డి, ఎస్.శ్రీ సాయి పవన్, ఎం హరీష్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు,ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు

విశాలాంధ్రతో జంగారెడ్డిగూడెం డీఎస్పీ

విశాలాంధ్ర-లింగపాలెం: జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని డీఎస్పీ యు.రవిచంద్ర తెలిపారు. డివిజన్ పరిధిలోని శాంతిభద్రతలపై విశాలాంధ్రతో ఆయన ముచ్చటించారు. ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలు, సూచనలతో తామంతా విధి నిర్వహణలో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రధానంగా గ్రామాలలో రాజకీయ ప్రతీకార చర్యలు తలెత్తకుండా నాయకుల మధ్య సమన్వయం కల్పిస్తున్నామని దీనివల్ల ప్రశాంతమైన పరిస్థితులు డివిజన్ పరిధిలో నెలకొన్నాయని అన్నారు.

అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే అరికట్టేందుకు పోలీ సులు వ్యూహాత్మకంగా సిద్దంగా ఉన్నారని అన్నారు. ఇటీవల జరిగిన పలు దొంగతనాల్లో నిందితులను పట్టుకొని అరెస్టు చేశామని డి.ఎస్.పి వెల్లడించారు. జంగారెడ్డిగూడెంలో దొంగ నోట్లుమార్పిడికి పాల్పడుతున్న ముఠా నాయకుడు పి.కళ్యాణ్ అతని అనుచరులు నలుగురిని పట్టుకొని అరెస్టు చేసామని తెలిపారు. ఈకేసుకు సంబంధించి రూ.2 లక్షల విలువైన దొంగ నోట్లనగదును రెండు కార్లు,రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నా మని తెలిపారు. జంగారెడ్డి గూడెంలో బస్సు డ్రైవర్ పై దాడి చేసి మొబైల్ ఫోన్ దొంగిలించి పరారైన వారిని పట్టు కున్నామని వివరించారు. డివిజన్ పరిధిలో జరిగిన దొంగతనాల్లో 15 మందిని పట్టుకున్నామని వీరి నుంచి రూ.10లక్షలు విలువగల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

డివిజన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం, లక్కవరం, తడికలపూడి, చింతలపూడి, ధర్మాజీగూడెం స్టేషన్ల ఎస్సైలను, సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. రౌడీ షీటర్ల పై ఎప్పటికప్పుడు నిఘాతో ఉన్నామని అన్నారు. శాంతిభద్రలతో పాటు జూదాల నివారణకు చర్యలు చేపట్టామని అన్నారు. పోలీసులు, ప్రజల మధ్య స్నేహ భావ వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని దీనివల్ల ప్రశాంత పరిస్థితులు ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రజకుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర- పాలకోడేరు : ప్రభుత్వాలు మారినా రాజ్యాంగపరంగా తమకు ఉన్న హక్కులను హరించి వేస్తున్నాయని పశ్చిమగోదావరి జిల్లా రజక సంఘ కమిటీ సభ్యులు యండమూరి నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళవారం పాలకోడేరు మండలం మోగల్లు గ్రామంలో ఆ సంఘ గ్రామ అధ్యక్షులు కొమర పూడి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రజకులకు కేటాయించిన చెరువులపై ఆయా గ్రామాల పెద్దలు పెత్తందారితనం చేస్తున్నారని, దానికి రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు వంత పలుకుతున్నారని వాపోయారు. ఇలాంటి అరాచకాలు జరుగుతున్న గ్రామా లలో తమ జిల్లా సంఘ నాయకులు చూస్తూ ఊరుకోరని, జీవో నెంబర్ 343 ప్రకారం ప్రతి గ్రామానికి ఒక వృత్తి చెరువు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో అనేక ప్రాంతాలలో రజక మహిళ లపై దాడులు చేసి అత్యాచారాలకు ప్రయ త్నిస్తున్నారని దీనికి ప్రభుత్వం చొరవ తీసుకుని అట్రాసిటీ చట్టం మాదిరిగానే మాకు కూడా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల రజక సంఘం అధ్యక్షులు దొడ్డిపట్ల అమ్మ రావు మాట్లాడుతూ తమ బిడ్డలు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు రాక తమ వృత్తి లోనే మగ్గిపోతున్నారని ప్రభుత్వం స్పందించి అర్హులైన రజకులకు ప్రభుత్వ ఉద్యోగులు కల్పించాలని కోరారు .50 సంవత్సరాల నుండి ప్రతి రజక వృత్తిదారునికి రూ.5వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడక రాజు, మండల ఉపాధ్యక్షులు మల్లిపూడి వెంకటేశ్వరరావు, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం, కొత్త నవరసపురం, ఎస్సీ కాలనీ కాపురస్తులు గంధం వెంకటేశ్వరరావు కుమారుడు గంధం పెద్దిరాజు తెలియజేయునది ఏమనగా ది. 16-09-2024 అనగా సోమవారం W2904375 నెంబరు గల నా పాస్‌పోర్ట్ జిరాక్స్ కాపీ తీయించుకుని కొత్త నవరసపురం నుండి నరసాపురం టు వీలర్‌పై వెళుతూ ఉండగా మార్గమధ్యలో ప్యాంట్ పాకెట్‌లో నుండి పడిపోయినది. దొరికిన వారు అందజేయ వలసిందిగా కోరుచున్నాను.

గంధం పెద్దిరాజు S/o. వెంకటేశ్వరరావు
కొత్తనవరసపురం, సెల్: 9849694410

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం 3వ వార్డు కాపురస్తులు గన్నాబత్తుల నాగేశ్వరరావు (లేటు) కుమారుడు గన్నాబత్తుల కుమారస్వామి తెలియజేయు నది ఏమనగా ది. 3-10-2024 అనగా గురువారం P8713575 నెంబరు గల నా పాస్‌పోర్ట్ జిరాక్స్ కాపీ తీయించుకుని వెళు తూ ఉండగా మార్గమధ్యలో స్టీమర్‌రోడ్‌లో పడిపోయినది. దొరికిన వారు అందజేయ వలసిందిగా కోరుచున్నాము.

గన్నాబత్తుల కుమారస్వామి
S/o. నాగేశ్వరరావు (లేటు)
నరసాపురం, సెల్: 7337240926

జనావాసాల మధ్యలో మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

విశాలాంధ్ర - మొగల్తూరు: జనావాసాల మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని కోరుతూ మంగళవారం మొగల్తూరు స్థానిక శ్రీదేవి జానకి థియేటర్ సమీపంలో స్థానికులు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటు చేశారని అప్పుడు అధికారులకు మొర పెట్టుకున్నా ఫలితం లేదని తిరిగి ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఇచ్చిన మద్యం దుకాణం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల స్థానిక మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. మద్యం సేవించిన మందుబాబులు ఈ ప్రాంతంలో రామాలయం,ఇళ్లల్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడ్డారని అన్నారు. తిరిగి ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేయడంతో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్యం దుకాణాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దంటూ మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జరుగు నాయుడు, కడలి యుగంధర్, బండి సుమంత్,కడలి కిరణ్,పాల సత్యనారాయణ,స్థానిక మహిళలు తదితరులు ఉన్నారు.

కార్తీకమాస ఏర్పాట్లపై ఆర్డీవోను కలిసిన ఆలయ ఈవో

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు శ్రీక్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 3వ తేదీ నుండి ప్రారంభం అయ్యే కార్తీక మాస ఉత్సవాల నిర్వహణపై నరసాపురం ఆర్డీవో దాసి రాజును మంగళవారం ఆలయ కార్య నిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు కలిశారు. ఆలయంలో కార్తీకమాసంలో చేసే ఏర్పాట్ల గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 22న తేదీన ఉదయం గం11లకు కార్తీక మాస ఏర్పాట్లపై ఆర్డీవో, అధికారుల సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. కార్తీకమాస ఉత్సవముల నిర్వహణపై ఆ రోజే తుది కార్యాచరణ ప్రకటించనున్నట్టు తెలిపారు.

ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర -పెనుగొండ: గత ఐదేళ్ల పాలనలో గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసి అభివృద్ధి తిరోగమన వైపు పయనించిందని కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళ వారం పెనుగొండ మండలం వడలి రూ. 55 లక్షలు, సిద్ధాంతం రూ.30 లక్షల వ్యయంతో గ్రామాల్లో పల్లె పండుగ గ్రామపంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట జెడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, వడలి సర్పంచ్ కాసాని విజయలక్ష్మి ఉప్పలపాటి చంటి తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - మొగల్తూరు: గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళ వారం మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో పల్లె పండుగ

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఇస్తున్నాం అని ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని దివాలా తీసారన్నారు. గత ఐదేళ్లలో పంచాయితీ రాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని విమర్శించారు. అనంతరం గ్రామంలో ఎమ్.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ త్రిశులపాణి, మండల జనసేన అధ్యక్షుడు కొల్లటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విజన్ యుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురం శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పాఠశాలలో

డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రంలో చేరి అగ్ని, పృథ్వి, ఆకాష్, త్రిశూల్, నాగ్ వంటి రాకెట్ల రూపకల్పనలో ముఖ్యపాత్ర వహించారని ఆయన తెలిపారు. దేశ రక్షణకు వెన్నెముకగా నిలిచి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు గడించారని ఆయన తెలిపారు. . అనంతరం అబ్దుల్ కలాం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు విజయలక్ష్మి, సులోచన, వరలక్ష్మి, ప్రియాంక, జ్యోతి, అనూష, ప్రశాంతి, రమ్యశ్రీ, నక్షత్ర, సుమలత, మధులత పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భూ వివాదంపై తహసీల్దార్ విచారణ

విశాలాంధ్ర - ముదినేపల్లి : ముదినేపల్లి మండలం వైవాక గ్రామంలో నెలకొన్న భూ వివాదంపై వచ్చిన ఫిర్యాదు మేరకు తహసిల్దార్ ఎస్కే సుభాని సిబ్బందితో విచారణ చేపట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వైవాక గ్రామానికి చెందిన కుర్మా జ్ఞాన సుందరమ్మకు చెందిన అసైన్డ్

భూమి 1.29 ఎకరాలు అన్యాక్రాంతమైందని సీఎం పేషీకి అర్జీ పెట్టుకుంది. దీనికి సంబంధించిన విషయమై విచారణ చేపట్టాలని తహసిల్దార్కు ఆదేశించిన మేరకు ఈ విచారణ జరిగింది. ఈ భూమిని అన్యాక్రాంతం చేసినట్లు గా ఉన్న మరో మహిళను పిలిపించి విచారించారు. ప్రభుత్వం కుర్మ షడ్రక్కు మంజూరు చేయగా దీన్ని సాగు చేశారు. అయిన మరణానంతరం జ్ఞాన సుందరమ్మ ఈమె నుండి భూమి ఇద్దరు చేతులు మారగా దీనిపై అవకతవకలకు పాల్పడినట్లు లోకాయుక్త , కలెక్టరేట్ , రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగిన సుందరమ్మ కు చెందిన ఈ భూమి వెంకట సుబ్బమ్మ ఆధీనంలో ఉందని తహసిల్దార్ కు వివరించారు. ఉభయల వద్ద వారి సమాచారాన్ని లిఖితపూర్వకంగా తీసుకున్నారు.

రోడ్లు, డ్రైనేజి, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర-ముసునూరు: ముసునూరు మండలంలో త్రాగునీరు, డ్రైనేజి, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రజలకు హామీ ఇచ్చారు.'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడెం గ్రామంలో రూ.15. 50 లక్షలతో నిర్మించనున్న 5 సిసి రోడ్ల పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని,రోడ్లు పాడై చాలా ఇబ్బందులు పడుతున్నామని,డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేదని ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా

గ్రామాలను అభివృద్ధి చేయడమే'పల్లె పండుగ'ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం గ్రామంలోని షిర్డీ సాయిబాబా దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. దేవాలయ చైర్మన్ పి. నరసింహారావు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 వేల విరాళాన్ని మంత్రి పార్థసారధికి అందించారు. ఈ సందర్భంగా నరసింహారావును మంత్రి పార్థసారథి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మండల అధికారులు, కూటమి నాయకులు , గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ఉపాధి పనులు తోడ్పాటు

విశాలాంధ్ర-ఉండి: గ్రామాల అభివృద్ధికి ఉపాధి పనులు ఎంతగానో తోడ్పడుతాయని ఉపాధి హామీ మండల టెక్నికల్ అసిస్టెంట్ లంకపల్లి ఒమేగా రాజు అన్నారు.పల్లె పండుగ పురస్కరించుకొని మండల పరిధిలోని ఆరేడు,కలిగొట్ల గ్రామాలలో స్థానిక పంచాయతీ కార్యాలయాల వద్ద ఉపాధి గ్రామసభలు వీఆర్వో బొక్క వెంకటేశ్వర రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ గ్రామ సభలలో ఆయా గ్రామాల 2025 26 సంవత్సరానికి సంబంధించి పనులు గుర్తింపు ప్రణాళిక వంటి అంశాలను చర్చించి ఆమోదిం చారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఒమేగా రాజు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించు ఉపాధి కల్పించడమే కాకుండా వారికి

కనీస సౌకర్యాలు కల్పించనున్నట్టు తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీ ఏర్పాటుకు ఉపాధి నిధులతో పనులు చేయడం జరుగుతుందన్నారు. స్మశాన వాటికలోని పిచ్చి మొక్కలను సైతం ఉపాధి పనుల ద్వారా తొలగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలుగొట్ల, ఆరేడు, సర్పంచులు మాదిరెడ్డి సత్యనారాయణ, బ్రహ్మానందం, పంచాయతీ కార్యదర్శి, విఆర్వో వెంకటేశ్వర్రావు,ఉపాధి కూలీలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కుళ్లిన మాంసం అమ్మితే లైసెన్సు రద్దు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన మాంసము,కుళ్లిన మాంసము విక్రయిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు హెచ్చరించారు. చికెను మటన్ దుకాణదారులతో మున్సిపల్ కార్యాల యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ట్రేడ్ లైసెన్సులు ఫీజులు చెల్లించాలని ఫీజులు చెల్లించని దుకాణాలపై

చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉందని,ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు వాడాలని కోరారు.మాంసపు దుకాణాల వద్ద శానిటేషన్ నిబంధనలు పాటించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజరు,శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్లు అంకితభావంతో పని చేయాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వెల్ఫేర్ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రాజ్ మనోజ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. కొందరు సచివాలయం సిబ్బంది ఫోన్లో గేములు ఆడుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని, అలా చేయవద్దన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎంపీ కార్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: మాజీ రాష్ట్రపతి, భారతరత్న, అణుశాస్త్ర పితామహుడు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాల యంలో

మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు కలాం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఢిల్లీ నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్య,విజ్ఞాన, శాస్త్ర,సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయులని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కీర్తించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాట్రు బాలకృష్ణ, వీర్ల ప్రతాప్, మల్లిపూడి రాజు,ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి

విశాలాంధ్ర- భీమడోలు: మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలామ్ దేశ నిర్మాణానికి చేసిన కృషి గొప్పదని భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పిల్లి బ్రహ్మారావు అన్నారు.

మంగళవారం భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక సంతమార్కెట్ వద్దనున్న కలామ్, ఠాగూరే వేదిక వద్ద భీమడోలు సర్కిల్ ఫోటో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు, సభ్యులు కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్లు పంచారు. ఈసందర్భంగా గౌరవాధ్యక్షులు బ్రహ్మారావు మాట్లా దుతూ ఒక విశిష్ట శాస్త్రవేత్త, దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడు 'పీపుల్స్ ప్రెసిడెంట్' అనే బిరుదాంకితుడు డాక్టర్ కలామ్ యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జరజాపు రంగారావు కలామ్ కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ద్రాక్షారపు శ్రీరామ్,పివిఆర్ మూర్తి, డి.డేవిడ్, అలజంగి రంగారావు, లీలాకృష్ణ, నాగరాజు, పి.వెంకటేశ్వరరావు,రాంబాబు, సురేష్,కృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు మారదాని సత్యనారాయణ, రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర- తణుకు: నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి సత్వర పరిష్కారాలు చూపించే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి



రాధాకృష్ణ అన్నారు.గ్రామాలలో నెలకొన్న ఆర్థికపరమైన సమస్యలకు ప్రణాళికలు రూపొందించేందుకు, ప్రజల సంక్షేమ పథకాలు అమలు తీరు లాంటి అనేక అంశాలను గమనించేందుకు " గ్రామ దర్శని " పల్లె పండుగ కార్యక్రమం చేపట్టినట్టు ఆరిమిల్లి తెలిపారు. మంగళవారం కె. కుమదవల్లి గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా... : జుత్తుక

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేట నెహ్రూ కాలనీ వద్ద పడిన గుంతల్లో పడి ప్రమాదాల భారిన పడుతున్నా పట్టించుకోరా అని బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు ప్రశ్నించారు. గోకవరం రోడ్డులోని నెహ్రూ కాలనీ ఆర్చ్ వద్ద ప్రధాన రహదారికి పడ్డ గుంతలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నెహ్రూ కాలనీ ఎంట్రన్స్‌లో రోడ్డుకు ఇరువైపులా రెండు పెద్ద గుంతలు పడ్డాయన్నారు. నిత్యం అనేకమంది ప్రయాణికులు ఈ రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తున్నారన్నారు. రాత్రి సమయాల్లో బైక్ మీద వెళ్లే ప్రయాణికులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అలాగే పెద్దాపురం నుండి గోకవరం వరకు గత ప్రభుత్వంలో వేసిన రోడ్డును నాణ్యత లేకుండా నిర్మించడంతో ఏళ్ళు గడవకుండానే గుంతలు పడ్డాయన్నారు. కాంట్రాక్టర్లు జేబులు నింపుకొని మా పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ప్రతీ రోజూ ప్రమాదాలు జరుగుతున్నా ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం, అధికారులు పల్లె పండుగ అంటూ ఆర్భాటాలు చేయటం కాదని, వెంటనే ఈ రోడ్డును నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

99 లింక్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి విశాలాక్షి

విశాలాంధ్ర - ఆలమూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతుల ప్రయోజనం కోసం 99 లింక్ రోడ్లు అభివృద్ధి చేయడానికి రూ.54 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి విశాలాక్షి తెలిపారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో రికార్డులు పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 9 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ద్వారా రైతులకు వివిధ ప్రయోజనాలు చేకూర్చే విధంగా నిర్వహణ సాగుతుందన్నారు. రైతుబంధు పథకం ద్వారా రైతులు నిల్వ చేసుకున్న ధాన్యం ఇతర పంటలపై రుణాలు మంజూరు చేయడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీలు సిద్ధంగా ఉన్నట్లు ఆమె వివరించారు. కళ్ళల్లో ధాన్యం ఆరబెట్టడానికి కొన్ని మార్కెట్ కమిటీలు ద్వారా బర్కాలు సరఫరా చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వేయింగ్ మిషన్లు, ధాన్యం తేమ శాతం నిర్ధారించే యంత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కొత్తపేట రావులపాలెం మండపేటలలో రైతు బజార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అత్యధిక ఆదాయం లభిస్తుందని, అలాగే నగరం రాజోలు మార్కెట్ కమిటీలు తక్కువ ఆదాయంతో నడుస్తున్నట్లు విశాలాక్షి తెలిపారు.

మండల సమావేశానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హాజరు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలోని ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు అధ్యక్షతన సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియ సభ్యులుగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాతలు సహకారంతో అదనపు భవనం నిర్మించారని, వైద్యులు కొరత భర్తీ చేయాలని అంగర ఎంపీటీసీ అడ్డాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు పాటించకుండా గోకులం నిర్మించిన ఒక పాడి రైతుకు ఎలా నిధులు మంజూరు చేశారని మండల విప్ పలివెల మధు వెటర్నరీ అధికారులను నిలదీశారు. దీంతో ఎంఎల్ఏ వేగుళ్ల జోక్యం చేసుకొని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. ఎంపీపీ సమావేశానికి ఎన్ని సార్లు వచ్చారని ఎమ్మెల్యేని విప్ మధు ప్రశ్నించారు. దీంతో ఎంఎల్ఏ వేగుళ్ళ, విప్ మధులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జడ్పిటిసి పుట్టపూడి అబ్బు, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవో రత్నకుమారి, తహసీల్దార్ చిన్నారావు, పిఆర్‌జేఈ రాఘవులు తదితరులు హాజరయ్యారు.

సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు హాజరయ్యారు. ఎంపీడీవో ఎం అనుపమ వివిధ శాఖలను ఉద్దేశించి సమీక్ష నిర్వహించారు. వేములవాడ ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో మంచినీరు కలుషితమవుతుందని అరికట్టాలని తెలిపారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, దాల్వాకు రైతులకు నీరు అందించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి ఉంటుందని అధికారులకు తెలుపారు. పెద్దాపురపాడు సర్పంచ్ సరస్వతి అప్పారావు ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులు ప్రజలకు తెలియజేయాలని గ్రామపంచాయతీ నందు సమావేశం పెట్టి పనులు గుర్తించాలని పేర్కొన్నారు. ఏపీవో రమణ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్‌తో మాట్లాడి సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరు కాకపోవడంతో అధికారులు సాధారణ విషయాలు పైనే మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ రేషన్ కార్డులు పంపిణీకి రంగం సిద్ధం చేయటం జరుగుతుందన్నారు. ఎంఈఓ కేబి కృష్ణవేణి, సూపరిండెంట్ బివిఎల్ నరసింహం, ఎలక్ట్రికల్ ఏఈ సాన ఈశ్వర ప్రసాద్, ఈవోపిఆర్డి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వర్ధన్, ఏవో రాజేష్, పంచాయతీరాజ్ ఏఈ శైలజ, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, హౌసింగ్ ఏఈ నాగేష్, ఏపిఎం దేవి, పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.

నన్నయలో పీజీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్

వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబందించి తమ వర్సిటీ పీజీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని నన్నయ వర్సిటీ పీజీ ప్రవేశాలకు సంబంధించి పత్రిక ప్రకటనను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంఏ, ఎంకామ్ ఎంపీఈడీ, ఎంఎస్సీ కోర్సుల్లోని భర్తీ చేయని సీట్లకు ఈనెల 17వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఏపీపీజీసెట్ లో అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలలో సంబంధిత సీట్లు భర్తీకి కౌన్సిలింగ్ ఏర్పాట్లు జరుగుతాయని స్పష్టం చేశారు. వర్సిటీలోని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తారని, అభ్యర్థులు 17వ తేదీ ఉదయం 9:30 నుండి 11 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియను డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య జ్యోతిర్మయి పర్యవేక్షిస్తారన్నారు. సీట్లు, ఫీజు వివరాలను యూనివర్సిటీ వెబ్సైట్ ద్వారా పొందవచ్చుని తెలిపారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్‌కు రాజమండ్రికు చెందిన వైష్ణవి కన్సల్టెన్సీ జి మాణిక్యాలరావు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను, సూరంపాలెం ఉప సర్పంచ్ స్వామిని మణి భాస్కర్, జనసేన పార్టీ నాయకులు రాజు నాయుడు, ఇమ్రాన్‌ఖాన్, వేణుగోపాల్,ఓంకార్, వీరభద్ర, స్వామి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు రాజోలు విద్యార్థులు

విశాలాంధ్ర - రాజోలు : రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు రాజోలు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి తెలిపారు. బట్టేలంక ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల ఫెన్సింగ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 17 నుండి 19వ తేదీల్లో నంద్యాలలో జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులను, వారికి తర్ఫీదును ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్‌ను సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీపీ శ్రీనివాస్, జడ్పిటీసీ శైలజ, విద్యాకమిటీ చైర్మన్ఏసు అభినందించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

సమావేశంలో పాల్గొన్న జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్

విశాలాంధ్ర - గండేపల్లి : రాజమండ్రి మంజీర సరోవర్ నందు మంగళవారం ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన సన్నాహక సమావేశంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు-పశ్చిమ 34 నియోజకవర్గాల కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌చార్జులు, నాయకులు పాల్గొన్నారు.

వెస్ట్‌జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ పెరేడ్ క్యాంప్ సెలెక్షన్స్

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ పెరేడ్ క్యాంప్ సెలెక్షన్స్ మంగళవారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ నుండి సైదా రమావత్ సెలెక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించగా జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా జి శ్యామ్‌కుమార్ సెలెక్షన్స్‌ను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుకె , అనుబంధ కళాశాలల నుండి హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎత్తు, బరువు, పరుగు పందెం, మేథో ప్రతిభ, సాంస్కృతిక ప్రతిభ, కమ్యూనికేషన్ స్కిల్స్, పెరేడ్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా జి శ్యామ్‌కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ ఆఫీసర్ సైదా రమావత్‌లు మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా విద్యార్థి వ్యక్తిత్వ వికాస నిర్మాణంకై ప్రారంభమైన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమాలలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంప్ ఎంపికలను యూనివర్సిటీ ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. ఈ పోటీలకు జెఎన్‌టియుకె, అనుబంధ కళాశాలల నుండి సుమారు 100మంది హాజరు కాగా ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలను ఎంపిక చేయగా వారు నవంబర్ 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు మహారాష్ట్రలోని జలగావ్ యూనివర్సిటీలో తదుపరి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ యూనిట్, యుసిఇకె యూనిట్-1, యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్లు కె రమణాజీ, ఎవి ఎస్.వి.కిరణ్మయి, డా వీరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన ఏలేశ్వరం పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై రామలింగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటలకు నెయిలి పేటకు చెందిన గుదే శ్రీను(52) అప్పన్నపాలెం దగ్గరలోని ఏలేరు కెనాల్ కాలువలో చేపల వేటకు వెళ్లి ట్యూబు మీద చేపల వేట చేస్తుండగా నీటి ప్రవాహానికి ట్యూబుమీద నుండి అదుపు తప్పి ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోయినట్లు తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిమిత్తం ప్రత్తిపాడు సిహెచ్‌సికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దేశం కోసం శ్రమించిన మహనీయుడు అబ్దుల్ కలాం

విశాలాంధ్ర - రాజానగరం : దేశం కోసం శ్రమించిన మహనీయుడు అబ్దుల్ కలాం అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య శ్రీనివాసరావు అన్నారు.మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని నన్నయ విశ్వవిద్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి విశ్వవిద్యాలయ అధికారులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి విజయనిర్మల, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పల్లె వెలుగు కార్యక్రమం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యం అని మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరావు అన్నారు. మండలంలోని కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అచ్యుతాపురం, వల్లూరు గ్రామాలలోఎంఎల్ఏ వేగుళ్ల పల్లె వెలుగు కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులుకు జనసేన ఇన్చార్జి వేగుళ్ల లీలా కృష్ణతో శ్రీకారం చుట్టారు. ఎన్ఆర్ఈజీఎస్ కంపోనెంట్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులుతో గ్రామాలలో డ్రైనేజీలు, సిసీ రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించనున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక సంఘం నిధులు పంచాయితీలకు మంజూరు చేయక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని వేగుళ్ల ఆరోపించారు. టీడీపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని ఒక పండగ వాతావరణంలో చేపట్టి, వచ్చే ఏడాది సంక్రాంతికి పూర్తి చేస్తామని వేగుళ్ల ధీమా వ్యక్తంచేశారు. కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అచ్యుతాపురం, వల్లూరు, గ్రామ సర్పంచ్‌లు ఆచంట సత్యనారాయణ, శాకా శ్రీనివాస్, రెడ్డి సుజాత ప్రసాద్, దాసి మీనా కుమారి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర - రాజానగరం : ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడనీది పాత సామెత, అయితే రాజానగరం సీఐ పట్టేస్తాడు అనేది కొత్త మాట అని పలువురు అభినం దనలు వ్యక్తం చేశారు. మండలంలోని కానవారం గ్రామంలో సంగిశెట్టి సీతారామాంజనేయులు ఇంట్లో ఇటీవలే దొంగతనం జరిగింది. మండల కేంద్రమైన రాజానగరం పోలీస్ స్టేషన్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సర్కల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న వీరయ్య గౌడ్ మాట్లాడుతూ కానవరం గ్రామానికి చెందిన సంగిశెట్టి సీతారామాంజ నేయులు ఇటీవలే భవాని మాల వేసుకున్నారని, ఈ నేపథ్యం లో ఈ నెల 3వ తేదీన గ్రామంలో జరిగిన పడి పూజకు కుటుంబంతో సహా వెళ్ళడాన్నారు. తిరిగి రాత్రి 12.30 గంటలకు వచ్చేసరికి ఇంట్లో ఉన్న 14 కాసుల బంగారం వస్తువులు బ్రాస్లెట్, నక్లీస్, రెండు ఉంగరాలు రూ.20 వేలు నగదు చోరికి గురైనట్లు గుర్తించడాన్నారు. దీంతో తమ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. దీనిలో భాగంగా ఎక్కువగా సీతారామాంజనేయులు ఇంటికి ఎవరు వచ్చి వెళ్తున్నారు అనే కోణంలో దర్యాప్తు చేపట్టినట్టు చెప్పారు.దీంతో గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి బంధువులైన సంగిశెట్టి శివన్నారాయణ అనే వ్యక్తిని నిందితుడుగా గుర్తించారన్నారు.ఇంటికి తరుచూ వస్తున్న నేపథ్యంలో ఇంట్లో ఎవ్వరు లేకపోవ డంతో దొంగతనానికి పాల్పడ్డాడినట్లు నిందుతుడు అంగీక రించినట్లు చెప్పారు.చోరికి గురైన బంగారం వస్తువులు,నగదు స్వాధీనం చేసు కున్నట్లు సిఐ తెలిపారు. నిందితుడు 5 కాసులు రాజమండ్రిలో విక్రయించగా మిగిలిన 9 కాసులు, రూ:10 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. బంగారం విలువ రూ.లక్షా 50 వేలు ఉంటుందని చెప్పారు. అతన్ని అరెస్టు చేసి మంగళ వారం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేసినందుకు ఎస్ఐ మనోహర్, సిబ్బందిని సిఐ వీరయ్యగౌడ్ అభినందించారు.

పోరాట యోధుడు సాయిబాబా

విశాలాంధ్ర - రాజానగరం : పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు ప్రొఫెసర్ సాయిబాబా మహనీయులనీ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు పి.వెంకట్ నాయుడు,అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు జన్నుపల్లి సత్తిబాబు అన్నారు.ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా మరణం పట్ల మండలంలోని సూర్యారావు పేట లో అఖిల భారత రైతు కూలీ సంఘం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం సంతాపం సభ నిర్వహించారు. దీనిలో భాగంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏపీ ఆర్సిఎస్, ఏఐఎఫ్‌టీయూ నేతృత్వంలో

మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమకారుడు ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సంతాప సభలో పలువురు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏపీఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఏఐఎఫ్టీయు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, జి.నారాయణరావు కే మహాలక్ష్మి డి.సత్తిబాబు. ఆర్ తమ్మి రాజు ,వర్ధనపు శివాజీ పలివెల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ములపేట - కుంబాభిషేకం రేవు రోడ్డు సమస్యను పరిష్కరించండి

కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్రకు మెమరాండం ఇచ్చిన టీడీపీ స్థానిక నాయకులు తుమ్మల రమేష్

విశాలాంధ్ర - కాకి నాడ : కాకినాడ నిత్యం రద్దీగా ఉండే దుమ్ముల పేట నుండి కుంబాభి షేకం రేవు వరకు ఉన్న రోడ్డు ఐదు సంవత్సరా లుగా అభివృద్ధికి నోచుకోక ఈత కొలనును తల పిస్తున్న వైనం. ఈ సమస్యపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం స్థానిక నాయకులు తుమ్మల రమేష్ ఆధ్వర్యంలో కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్రకు లిఖిత పూర్వకంగా మెమరాండం అందజేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ మాట్లాడుతూ కాక ినాడ దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రేవు వరకు కూడా రోడ్డు అధ్వాన స్థితిలో ఉన్నదని, నిత్యం మత్స్యకారులు వేటకు వెళుతూ ఆ రోడ్డుపై ప్రమాదాలు గురువుతు న్నారని, అదేవిధంగా మోటార్ వాహనాలు ఎన్నో దెబ్బతింటున్నాయని, గత ప్రభుత్వం ఈ రోడ్డును చాలా నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. నాయకులు వనమాడి కొండబాబు ఈ విషయాన్ని మా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ల దృష్టిలో పెట్టడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూగి రాజు, చౌడుపల్లి సతీష్, తుమ్మల కొండలరావు, వైఎస్ఆర్, గంపల లక్ష్మణరావు, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ దిగ్గజం పుల్లా చంటియ్య మృతి

విశాలాంధ్ర - కడియం : దేశ నర్సరీరంగంలో ఒక బ్రాండ్‌గా మారిన శ్రీ సత్య దేవా నర్సరీ మరో మూలస్థంభాన్ని కోల్పోయింది. మొక్కవోని దీక్షతో మొక్కల మధ్య పెరిగి మహావృక్షంగా ఎదిగిన కడియం నర్సరీ మెన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా చంటియ్య సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. నిరంతరం శ్రమతో తాను సృష్టించుకున్న నర్సరీ ప్రపంచం విశాలంగా మారినా, మంది మాగధులు చేరినా పని తప్ప పెత్తనం చెలాయించని ఉత్తమ యజమానిగా పుల్లా చంటియ్య నడుచుకున్నారు. ఖరీదైన కార్లు తన లోగిలిలో ఉన్నా, ఈ సైకిల్ నాకు చాలని తలకు తల పాగా చుట్టి కూలీల్లో కూలీ అయి, పలువురిలో ఉత్తమ యజమానిగా పుల్లా చంటియ్య పేరొందారు. సమాజంలో కొందరి జీవన ప్రయాణాలు చరిత్రగా నిలిచిపోతాయి. చంటియ్య నర్సరీని సందర్శించిన సామాన్యులకైనా ఏదొక ఫలం కానుకగా ఇచ్చి ఆప్యాయతతో ఆతిధ్యం అందించిన అమృత హస్తం ఆయనిది. సర్ ఆర్డర్ కాటన్ నర్సరీ మెన్ అసోసియేషన్ అధ్యక్షునిగా నిజాయతీగా పనిచేసి నర్సరీ రైతులకు అతిపెద్ద అసోసియేషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ఆయనకు ఉంది. ఆయన కొద్ది నెలల కిందటే గౌరవ డాక్టరేట్ పొందారు. కృషివలునిగా, అజాత శత్రువుగా నిలిచిన చంటియ్య మరణ వార్త నర్సరీ రంగాన్ని శోకసముద్రంలో ముంచింది. ఆయన మృతి పట్ల రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నర్సరీ మెన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, మార్గాని ట్రస్ట్ ఫౌండర్లు మార్గాని సోదరులు, ఇండియన్ నర్సరీ మ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రహ్మణ్యం, వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్ల సత్యనారాయణ మూర్తి, ఆర్ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంకిరెడ్డి సుబ్బరాజు సంతాపం తెలిపారు.

బైకు దొంగ అరెస్ట్

విశాలాంధ్ర - జగ్గంపేట : బైక్ దొంగతనం చేసిన ఒక యువకున్ని స్థానిక పోలిసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు మంగళ వారం వెల్లడించారు. జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోమవారం సిడి డీలక్స్ బండిని తుపాకుల రామదాసు అనే వ్యక్తి చోరీ చేశాడన్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన రామదాసు అనే వ్యక్తిగా గుర్తించడం జరిగిందన్నారు. అతడి కోసం దర్యాప్తు చేపట్టిన పోలీసులు గోకవరం రోడ్డు వైపు వెళ్తున్న అతన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి బైకును స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పట్టినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం దుకాణాలకు అనుమతించం

విశాలాంధ్ర - ఆలమూరు : రోడ్డు పక్కన మద్యం దుకాణాల ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలు తీర్మానించుకున్నాయి. నియోజకవర్గంలో అంతర జిల్లా రహదారుల తరువాత అత్యంత రద్ధీగా ఉండే కొత్తూరు-వెదురుమూడి రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేయబోయే దుకాణాలపై మంగళవారం విస్తృత ప్రచారం జరిగింది. ఈ రోడ్డులో ఉన్న చింతలూరు, పెదపళ్ల, సంధిపూడి, పినపళ్ల, సూర్యారావుపేట గ్రామ పంచాయతీలు ఇప్పటికే తీర్మానించాయని, ఎట్టి పరిస్థితుల్లోను తమ పంచాయతీల పరిధిలో దుకాణాల ఏర్పాటుకు అంగీకరించమని ఆ తీర్మానంలో పేర్కొన్నట్లు ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. అయితే నూతన మద్యం పాలసీలో లైసెన్స్‌లు దక్కించుకున్న వ్యాపారులు తమ కార్యకలాపాలను ఎక్కడ కొనసాగిస్తారనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. అయితే ఇప్పటికే లాటరీలో దక్కించుకున్న వ్యాపారులు బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఎదురుగా దుకాణం ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తూరు-వెదురుమూడి రోడ్డులో ఉన్న ఆఐదు గ్రామాల్లో తీర్మానించిన విధంగా కార్యాచరణను అమలు జరిగేనా అనే అనుమానం స్థానికుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం సిండికేట్‌ల ఆధిపత్యం మధ్య గ్రామ పంచాయతీలు ప్రతిష్టాత్మకంగా చేసిన తీర్మానాలు ఏమేరకు ఫలిస్తాయో వేచి చూడాల్సిందేనని అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. అయితే రోడ్డు పక్కన మద్యం దుకాణాల ఏర్పాటును నివారించడం ఆయా గ్రామాల సర్పంచ్‌లకు సవాల్‌గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

అభయాంజనేయ ఆలయంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉభయ గోదావరి జిల్లాల ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ దొమ్మ శ్రీను, అడబాల భాస్కరరావు, ఎర్రంశెట్టి బాబ్జి, మేడుబోయిన శ్రీను, వెలిది చిన్నోడు, పితాని వీరబాబు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

ఇసుజు మోటార్స్ నుంచి ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్

విశాలాంధ్ర - రాజమండ్రి : ఇసుజు మోటార్స్ ఇండియా ఏఐఎస్-125 టైప్ సీ అంబులెన్స్ నిర్దేశనలతో పూర్తిగా-నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన అంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత మరియు సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారుచేయబడింది.ఇసుజు నిరూపిత, సాంకేతికత, ఆరోగ్యసంరక్షణ అందించే వారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ భారతదేశము కోసం రూపొందించబడింది. ఇది దేశములో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' అంబులెన్సులలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించే 14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో వస్తుంది. ఈ సందర్భంగా ఇసుజు మోటార్స్ ఇండియా డైరెక్టర్ తోరు కిషి మోటో మాట్లాడుతూ "14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో భారతీయ మార్కెట్ కోసం తయారుచేయబడిన మా ప్రత్యేక ఉత్పత్తి, ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ను ప్రవేశ పెడుతున్నామన్నారు. . ఈ కొత్త ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ఏఐఎస్ -125 టైప్ సీ అంబులెన్స్ కింద నిర్దేశ నలకు అనుగుణంగా అత్యధిక-నాణ్యత కలిగిన నిర్మాణము, సాటిలేని ధృఢత్వముతో రూపొందించామని చెప్పారు.

చిరస్మరనీయుడు అబ్దుల్ కలాం : రఘురామ్

విశాలాంధ్ర - జగ్గంపేట : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని వివేకానంద విద్యాసంస్థల కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని విద్యాసంస్థలలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో వివేకానంద సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంట అక్కరకు వచ్చేనా...?

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీల ప్రజలు సుమారు 12500 ఎకరాల్లో ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేస్తున్నట్లు అధికారిక లెక్కలు. అయితే ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండే తుపాన్ల ప్రభావంతో అధిక వర్షపాతంతో నీట మునిగిన వరి నాట్లు దానితో ఒక్కొక్క రైతు రెండు మూడు సార్లు వరి నాట్లు వేయాల్సి వచ్చింది. అలా అయినా నేటికీ కొంత పొలం నిరుపయోగకరంగా మారిన సంగతి అందరికి తెలిసిందే. అయితే సోమవారం, మంగళవారం కురిసిన వర్షాలకు వరిలో సాంబా రకం పొట్ట దశ, గింజలు వేసిన వరి దుబ్బులు గల పొలాలు నేల కొరిగాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పంట నష్టం ఎంత వరకూ జరిగిందో ఇంకా తెలియాల్సి ఉంది. 10 నుండి 15 రోజుల్లో చేతికి రావాల్సిన పంట ఇలా నీటిపాలు కావడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

చేతుల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం గ్రామంలోని పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళ వారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎమ్ వీరభద్రరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ చైతన్య, డాక్టర్ ఎన్ ఎస్ రాజు ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఏదైనా ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బు లేదా ప్రముఖ కంపనీల లోషన్లతో శుభ్రం చేసుకోవడం ద్వారా చాలా వరకూ ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు అని అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు మీ కుటుంబ సభ్యులకు అర్థమయ్యే రీతిలో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. సతీష్ బాబు, మెడి కల్ సిబ్బంది సలీమ, మునిషా, ఆశ వర్కర్ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు సత్కారం

విశాలాంధ్ర - దేవరపల్లి : గ్రామీణ మహిళా దినోత్సవ సందర్భంగా దేవరపల్లి గ్రామ సచివాలయంలో మంగళ వారం సర్పంచ్ కరిమి వీర కుమారి, మహిళా వార్డు సభ్యులు చల్లా లక్ష్మి, గద్దె రమాదేవి పంచాయతీ సిబ్బంది భార్గవి రేఖ, సుమ, దివ్య, నవ్యలను ఘనంగా సత్కరించారు. ఉపసర్పంచ్ వెలగ సాంబశివరావు, పంచాయతీ సీనియర్ వార్డు సభ్యులు అప్పారావు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వెలగా సాంబశివరావు, కైరం అప్పారావులు మాట్లాడుతూ గ్రామీణ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సర్పంచ్ వీరకుమారిని, మహిళా వార్డు సభ్యులను, మహిళా ఉద్యోగులను సత్కరించటం ఆనందదాయకంగా ఉందన్నారు మహిళలు రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిట్ట రవి కిషోర్ కడిమి రాజు శ్రీహరి రావు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డిస్లెక్షియాపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : డిస్లెకియా పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీతులసి అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిస్లెక్షియా(వైకల్యం) వారోత్సవాలలో భాగంగా విద్యార్థులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లక్ష్మీ తులసి మాట్లాడుతూ డిస్లెక్షియా పై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలని అన్నారు. అలాగే విద్యార్థుల్లో చదవడంలో, రాయడంలో వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి సరైన సహకారాన్ని అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్ ఏసుబాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటరమణ, భవిత స్కూల్ ఉపాధ్యాయులు వాణి పద్మజ, బుజ్జి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ

శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గోరంట్ల

విశాలాంధ్ర - కడియం : పల్లె పండుగ వారోత్సవాలు పురస్కరించుకొని ఈరోజు కడియం మండలం వీరవరం, పొట్టిలంక గ్రామాల్లో సీసీ రోడ్లు మరియు బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పంతో గ్రామాల ప్రగతికి బాటలు పడుతున్నాయని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కడియం మం డలంలో ఆనాడు తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప, గత ప్రభుత్వ హయాంలో ఏవిధమైన అభివృద్ధికి నోచుకోలేదని ,వచ్చే పుష్కరాల నాటికి మండలంలోని అన్ని రోడ్లను వేస్తామని తెలిపారు. ఈరోజు వీరవరం గ్రామంలో రూ.15 లక్షల సీసీ రోడ్లను నిర్మిస్తున్నామని, పొట్టిలంక గ్రామంలో రూ.6 లక్షల బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎంపీపీ వెంకట సత్య ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షులు రఘురాం, గణపతి, ముద్రగడ జెమ్మి, ఎమ్మార్వో పోసిబాబు, ఎంపీడీవో రమేష్, రాము, ఆదిమూలం సాయిబాబా, నాగేశ్వరరావు, నాగరాజు, పాపారావు, అన్నందేవుల కోదండరాముడు, ప్రతిపాటి రామారావు చౌదరి, గోరు నాగేశ్వరరావు, దొంతంశెట్టి శ్రీనివాస్, బత్తుల వాసు, నేతల గోవింద్, కలిదిండి గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి కృషి

- పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర - కొవ్వూరు : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలంలోని పలు గ్రామలలో పల్లె పండుగ వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గ్రామలలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్రమంతటా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలతోపాటు గ్రామాల్లో అవసరమైన సదుపాయాలను అందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో కొవ్వూరు మండలంలోని దొమ్మేరులో 58 లక్షలు, నందమూరిలో 22 లక్షలు, పసివేదలలో 33 లక్షలు, వేములూరు గ్రామంలో 30 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలోనూ రోడ్లు డ్రైనేజీల వ్యవస్థను అంచలంచెలుగా పూర్తిచేసి పల్లెల అభివృద్ధికి కృషి చేస్తానని ముప్పిడి అన్నారు. అంతేకాకుండా మంచినీటి వ్యవస్థను, మెరుగుపరచడంతోపాటు చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేసి పల్లెల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దొమ్మేరు గ్రామ అధ్యక్షులు కలగర సుబ్బారావు, కలగల రంగారావు, కొవ్వూరు క్లస్టర్ ఇంచార్జ్ కళాధర్ చక్రవర్తి,వేములూరు గ్రామ ప్రెసిడెంట్ నిమ్మన ప్రసాద్, కాకర్ల నారాయుడు, జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి మండల రైతు అధ్యక్షులు అక్కిన రాంబాబు, తొమ్మిదో వార్డు నెంబరు వారాకుమారి మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు , గ్రామప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టిన హర్యానా ప్రజలు

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - బిక్కవోలు : హర్యానాలో బిజెపికి వరుసగా మూడోసారి ఓటేసి అభివృద్ధికి ప్రజానీకం పట్టం కట్టారని అదేవిధంగా జమ్మూ కాశ్మీర్లో ఒంటరిగా పోటీచేసి పార్టీ బలం చాటుకొన్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక దేవి చౌక్ సెంటర్లో హర్యానా ఎన్ని కల్లో బిజెపి హర్యానాలో విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, బిజెపి ఇంచార్జ్ శివరామకృష్ణంరాజు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ,మల్లిడి కృష్ణారెడ్డి, ఒంటిమి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ఇంటి కప్పుపై కూలిన చింత చెట్టు

విశా లాంధ్ర - రాజోలు : మండలంలోని సోంపల్లి గ్రామం పల్లిపాలెం లో ఇంటిపై చింత చెట్టు కూలి ఇల్లు ధ్వంసం అయ్యింది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పొన్నమండ సత్యనారాయణకు చెందిన రేకు షెడ్డు ఇంటిపై భారీ చింతచెట్టు విరిగి పడిపోయింది. ఇంటిపై కప్పు, గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో ముగ్గురు పిల్లలు, ఇద్దరు పెద్దలు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. సంఘటనా స్థలాన్ని వైస్ ఎంపీపీ పొలమూరి శ్యాంబాబు, విఆర్వో తరుణ్ రాజ్, పంచాయతీ కార్యదర్శి గణపతి పరిశీలించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. 5/2020, O.S. 654/2015

Between:

Nalla Lokesh, S/o. Sanjeeva Rao, Hindu, 38 years, Business, R/o. D.No. 30-3-3, Kommisetti vari Street, Near Jandapanja Road, Rajahmundry, East Godavari District, JCJ Rajahmundry ...DHr

AND

Detti Aruna Kumari, W/o. late Rama Krishna, Hindu, 48 years, Business, R/o. D.No. 44-13-67/1, Peddaveedhi, Annapurnamma peta, Rajahmundry, East Godavari District, JCJ Rajahmundry. ...JDr

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది. 01-11-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

East Godavari District, Rajanagaram Sub Registrar, Pallakadiyam Gram Panchayat, Kanavaram Village, zeriody Dry in RS No 696/3, in an extent of Ac 4.50 cents in RS No 695/1 an extent of Ac 0.58 cents total two extent Ac 5.08 cents and other lands divided into house plots under Regional Deputy Director of Town and country Planning, Rajamahendravaram, approved plan C No. 1686/2010/R1 S.No. 25/2011/R, under VVR Housing India Private Limited, Rajamahendravarm constructed the building under the name and style of Rajahmundry Township Phase-2 layout plot No. 50 in an extent of 146.66 square yards bounded by:

EAST: Plot No. 35 - 24.0 feet.

SOUTH: VVR Land - 55.0 feet.

WEST: 33 feet width road - 24.0 feet.

NORTH: Remaining part in this plot - 55.0 feet.

Within the above boundaries in an extent of 146.66 square yards with all usual and easement rights

DHr విలువ: రూ. 14,39,891/-

అమీనా విలువ: రూ. 6,13,200/-

మార్కెట్ విలువ: రూ. 2,19,990/-

JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

దోకల శ్రీనివాసరావు, అడ్వకేట్

రాజమండ్రి దానవాయిపేట, రాజమండ్రి

14-10-2024 సెల్: 9948019577

D L R COLLEGE PG COURSES

(Recognized by AICTE and Affiliated to Adikavi Nannaya University)

Gollala Mamidada, E.G.Dt.,(AP), Phone:0884-2319568

Website: www.dlrcollege.org E-Mail: dlrcollege@gmail.com

MBA & MCA

UNFILLED/CATEGORY-B SEATS ADMISSIONS 2024-25

Few Unfilled/Management (Category-B) quota seats are available in both MBA and MCA Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 18-10-2024 with all original certificates & necessary fee.

Contact: 9573545333, 8790801999, 8247323234

D L R COLLEGE PG COURSES

(Affiliated to Adikavi Nannaya University)

Gollala Mamidada, E.G.Dt.,(AP), Phone:0884-2319568

Website: www.dlrcollege.org E-Mail: dlrcollege@gmail.com

M.Sc.(Organic Chemistry) & M.Sc.(Analytical Chemistry)

UNFILLED/CATEGORY-B SEATS ADMISSIONS 2024-25

Few Unfilled/Management (Category-B) quota seats are available in both M.Sc.(Organic Chemistry) and M.Sc.(Analytical Chemistry) Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 23-10-2024 with all original certificates & necessary fee.

Contact: 9573545333, 8790801999, 8247323234

మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్

కార్మికులను పర్మినెంట్ చేయాలి

– సీపీఐ మున్సిపల్ శాఖ , కాతేరు శాఖ సమావేశంలో తాటిపాక మధు

విశాలాంధ్ర- రాజమండ్రి: మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారము కాతేరు స్థానిక రెల్లి కాలనీలో సీపీఐ శాఖ సమావేశాలు రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులకు నూతన వేత నాల సిఫారస్ కమిటీ మేరకు జీతాలు పెంపుదల చేయాలని అప్కస్ రద్దు చేసి నేరుగా మున్సిపాలిటీలే కార్మికులకు వేతనాలు చెల్లించాలని మధు తెలి పారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫి ట్స్ ను అమలు చేయాలని అలాగే మార్చి 16 నుంచి నిలిచిపోయిన కార్మికుల నమోదు ప్రక్రి యను పునరుద్ధరించాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవా లని మధు కోరారు. తూర్పుగోదావరి జిల్లాలో సీపీఐ శాఖ సమావేశాలు 70 శాతం మేర పూర్తి చేశామని తెలిపారు ప్రజాసమస్యలు పరిష్కరిం చడానికి పార్టీ నిర్మాణం పెరగాలంటే ముందుగా శాఖ నిర్మాణం చేపట్టాలని సూచించారు. పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా వాడవాడలో పార్టీ జెండా ఆవిష్కరణ జరగాలని మధు కోరారు. ఇంకా ఈ సమావేశములో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు, కాతేరు శాఖ కార్యదర్శి కే శ్రీనువాస్, నగర కార్యవర్గ సభ్యులు టీ నాగేశ్వరరావు, మునిసిపల్ కార్యదర్శి దుర్గమ్మ మురళి గిరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

విద్యపైనే దృష్టి సారించాలి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : విద్యార్థినిలు పాఠశాల దశలో విద్యాభ్యా సంపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి కే.రత్న ప్రసాద్ సూచించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మంగళవారం ఏలూరులోని శిశు గృహ, అమీనాపేటలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతులపై, రక్షణ సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు అధికారులకు తెలియ జేస్తే తక్షణ చర్యలు తీసుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో లాయర్ కోనే సునీత, డిసిపిఓ సూర్య చక్రవేణి, వసతి గృహాల వార్డెన్లు వెంక టేశ్వరమ్మ, రాధాదేవి మరియు ఎస్. సర్వమంగళ పాల్గొన్నారు.

పది రోజుల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధి లో పది రోజుల్లోగా విద్యుత్ దీపాలను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని చైర్ పర్సన్ అలమండ సత్యవతి ఆదేశించారు. కమిషనర్ సత్యనారాయణ అధ్య క్షతన జరిగిన వార్డు కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రజల నుండి ఫిర్యాదులు రాకముందే డ్రైనేజీలు, రోడ్లు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం పేరుతో ప్రతిరోజు ఒక వార్డును యూనిట్‌గా తీసుకుని అవార్డులో సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలు, సిబ్బంది సహకారంతో "నీట్ ఏలేశ్వరం" రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలమండ చలమయ్య, టిపిఓ జెడి ఆనంద్, ఏఈ అనూష, శానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా, సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

రైతులు మోసపోకుండా చూడాలి : ఎంపీపీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఖరీఫ్ ధాన్యం అమ్మకాలలో దళా రుల నుండి రైతులు మోసపో కుండా వ్యవసాయ సిబ్బంది సహకారం అందించాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. ధాన్యం కొనుగోలుపై డేటా ఎంట్రీ హెల్ప ర్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్ష ణా కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ప్రభుత్వం కనీసమద్దతు ధర క్వింటాల్‌కు గ్రేడ్ ఏ రకం 2,320 రూపాయలు, సాధారణ రకం 2,300 రూపాయలు 75 కేజీలకు గ్రేడ్ ఏ రకం 1740 రూపాయలు, సాధారణ రకం 1725 రూపాయలుగా నిర్ణయించిం దన్నారు. ధాన్యం కొనుగోలుకు రైతు సేవా కేంద్రాలతో పాటు, ప్రత్యేక కొను గోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. రైతులకు మిల్లర్లకు మధ్య దళారుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మం డల వ్యవసాయ అధికారి జ్యోతి మాట్లాడుతూ దాన్యం అమ్మకాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి దళారులతో మోసపోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రీ సర్వేకు భూ యజమానులు సహకరించాలి

జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో రీసర్వే జరగనున్న గ్రామాల్లో భూయజ మానులు అధికారులకు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో 293 గ్రామాలలో రీ సర్వే చేయ వలసి ఉండగా ఇప్పటివరకు 174 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసినట్టు జిల్లా రాహుల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 174 గ్రామాలలో సర్వే, బౌం డరీ యాక్ట్ 1923 ప్రకారం సర్వే నిర్వహించి ఆర్ ఓ ఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) ప్రకారముగా భూ యజమానులకు కూడా నిర్ణయించామన్నారు. ఈ రికార్డ్స్ జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలో లభ్యమవుతాయని తెలిపారు. వీటిపై సం బంధిత భూ యజమానులకు ఏమైనా అభ్యంతరాలుంటే రీసర్వే గ్రామ సభ లలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. జిల్లాలో రీ సర్వే గ్రామసభలు ఈనెల18వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇంకా సర్వే నిర్వహిం చవలసిన 119 గ్రామాలలో రీసర్వేకు భూ యజ మానులు అధికారులకు సహకరించాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి కోరారు.

దివ్యాంగులకు ఎమ్మెల్యే సత్య ప్రభ ట్రై సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు లైన్స్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. సామాజిక సాధికారతలో భాగంగా దివ్యాంగులకు ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యా న్యు పాక్చురింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ (ఏఐఎల్ఎంసివో)ఆధ్వర్యంలో దివ్యాంగులకు ప్రభు త్వం అందిస్తున్న ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్ విత్ బాక్స్ , ఇతర ఉపకరణాలను దివ్యాంగులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 145 మంది లబ్ధిదారు లకు 26 లక్షల విలువ చేసే ఉపకరణాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అందించామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో ఎంవి కుమార్ బాబు, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, టిడిపి నాయకులు కొమ్మల కన్నబాబు, బద్ది రామారావు, ఇల్లా అప్పారావు, జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు, సర్పంచులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీజే, లౌడ్ స్పీకర్లకు అనుమతి తప్పనిసరి : ఎస్సై

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని 18 గ్రామాలలో డిజె సౌండ్‌తో కూడిన లౌడ్ స్పీకర్స్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరికి అనుమతులు తప్పనిసరని ఎస్సై అశోక్ తెలి పారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని డిజె సౌండ్స్ యాజమాన్యానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇటీవల అమలాపురంలో డిజె సౌండ్స్ వల్ల జరిగిన యువకుడి మృతిపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర్లు, పండుగలు, శుభకార్యాలకు డిజె సౌండ్, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయాలంటే పోలీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు అవ గాహన కల్పించాలన్నారు. నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పల్లె పండుగ.. ప్రగతికి అండ

విశాలాంధ్ర - తాళ్లరేవు : మండలంలో ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో రూ.3.43 లక్షల విలువ చేసే పనులకి మండలంలోని 15 పంచాయతీల్లో (70 ప్రాంతాల్లో) శంకుస్థాపనలు చేశారు. గత 5 సంవత్సరాలు వైయస్సార్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధృడ సంకల్పంతో యంజియన్ఆర్ జియస్ నిధు లతో ఈ పనులు చేపడుతున్నారని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు విలేకరుల సమావేశంలో తెలియ జేశారు, ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, సర్పంచ్‌లు, యంపిటిసి సభ్యులు, జడ్పీటిసి సాగర్, చెల్లి వివేకానంద గుత్తుల సాయి, ధూళిపూడి బాబి, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనా రాయణ, వినోద్, త్రిమూర్తులు, రామలక్ష్మి, సత్తి బాబు, సూరిబాబు, బాబూరావు, దత్తాత్రేయ యం డిఓ, యన్ఆర్జియస్ సిబ్బంది, మండల కూటమి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించడానికి మహి ళలు, విద్యార్థులు ప్రభు త్వం రూపొందించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకొని రక్షణ పొందాలని ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ఎం.సుబ్బారావు, ఎస్సై కాంతిప్రియ సూచించారు. మంగళవారం స్థానిక రామకోటి వద్ద గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ నేరాలపై అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం పోక్సో చట్టంతో పాటు ఇతర చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడంతో పాటు వారికి అనుగుణంగా అనేక రక్షణ చట్టాలు అందుబాటు లోకి తీసుకువ చ్చాయని వివరించారు. మహిళలు, బాలికలు నేరం జరిగే సమయంలో ముందుచూపుతో వ్యవహరించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం అందుబాటులోకి వచ్చిన 112, 100, 1930 నంబర్లతో పాటు ఎస్ఓఎస్ యాప్లను ఇన్స్టాల్ చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. యువత అనవసర విషయాల్లో తలదూర్చకుండా సాధ్యమైనంత మేర సామాజిక మాధ్య మాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీఐ సుబ్బారావు, ఎస్సై కాంతి ప్రియ సూచించారు.